580) సామంతం / ఆహిరి

*****************************************************************************

---



*****************************************************************************

ప॥ ఎరవు గడు సత మాయె నిదియె కదవె। అరవీడుతే సొబగు లాయె దురమునకు॥

చ॥ నిక్కముగ ననలమున నీరు జనియించె నను-। టిక్కడ నే పొడగంటి మిదియు గదవె।
పొక్కుచును విరహాగ్ని బొరలగా జెలి మేన। జక్కబైపై బొడమె జవ్వాది చెమట॥

చ॥ కలుగు ననలంబు కడ గాలి యనగా నదియు।నెలమి నిచ్చట కలిగె నిదియె కదవె।
చెలగేటి చెలిమేన జిత్త జాగ్నికి దోడు। నిలువనియ్యక కలిగె నిట్టూర్పు గాలి॥

చ॥ నీడలు నెండలును నెయ్యమలరగ గూడు-। టిడ నే పొడగంటి మిదియె గదవె।
వేడు కలరంగ దిరు వేంకటేశ్వరు గూడి। వాడు దేరగ గలిగె వనిత పరవశము॥